విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 29 జనవరి 2025 8 పేజీలు

అభివృద్ధికి చొరవ చూపాలి

- రాష్ట్రంలో జిల్లాను నంబర్ వన్‌గా నిలపాలి
- స్వర్ణాంధ్రప్రదేశ్-2047 లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో పనిచేయాలి
- జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో మంత్రి పార్థసారధి

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా జిల్లాను అభివృద్ధి చేయడానికి అధికారులంతా ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. సమావేశానికి వచ్చిన మంత్రులకు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ఘనంగా ఆహ్వానం పలికారు. సమావేశా నంతరం ముగ్గురు మంత్రులు డిఆర్సి సమావేశంపై సంక్షిప్తంగా మీడియాతో మాట్లాడారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047 నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి అధికారులు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనలను ప్రజల వద్దకు తీసుకువెళ్లే బాధ్యత అధికారులపై ఉందన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని, క్షేత్రస్థాయి సిబ్బంది నిబద్ధతతో పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. ప్రజల ఇబ్బందులు తొలగించడానికి గుంతలు రహిత రహదారుల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని, ప్రధాన రహదారులపై గుంతలు పూడ్చాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. మరమ్మతు పనులలో గుత్తేదారులు నాణ్యత పాటించకపోతే ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. గుంతలు పూడ్చే కార్యక్రమంలో జాప్యంపై పలువురు ప్రజా ప్రతినిధులు ఆర్అండ్ బి అధికారులను ప్రశ్నించారు. దీంతో సి ఆర్ ఎఫ్, ఎండిఆర్ఎఫ్ పెండింగ్ పనులపై ఆయన ఆరా తీశారు. నిధులు ఇస్తున్నప్పటికీ ఎందుకు పనిచేయడం లేదని నిలదీశారు. నేటికీ పనులు ప్రారంభించక పోతే రద్దు చేయాలని, నిబంధనలు విస్మరించిన గుత్తేదారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గుత్తేదారులు సరిగా చేయకపోతే ఇంజినీరింగ్ అధికారులు ఏం చేస్తున్నారన్నారని అసహనం వ్యక్తం చేశారు. అమృతధార పథకం కింద ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించే ప్రక్రియ త్వరలో చేపడతామని తెలిపారు. లే అవుట్‌లలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. గతంలో జల జీవన్ మిషన్ పనులు వేగంగా చేపట్టకపోవడంతో నిధులు మురిగిపోయాయన్నారు. ఆ నిధులను

మిగతా 2లో ...

పారిశుధ్య చర్యల్లో ప్రజలు సహకరించాలి

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర - కనిగిరి: పట్టణంలోని 16వ వార్డు ఎమ్మెస్సార్ రోడ్డులో మంగళవారం మున్సిపల్ చైర్మన్ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ పారిశుధ్య మెరుగుకు పట్టణ ప్రజలు సహకరించాలని అన్నారు. సమస్య పరిష్కారంలో భాగంగా మంగళవారం ప్రజల యొక్క సమస్యలను క్షేత్ర స్థాయిలో అడిగి తెలుసుకున్నారు. మురికి కాలువలు చెత్తతో పూడి పోవడం వలన నీటి ప్రవాహం ఆగిపోయి దోమలకు నిలయంగా మారుతున్నాయని ప్రజల సహకారం లేనిది ఏమి సాధించలేమని కనిగిరిలో పారిశుధ్యం ఇంకా మెరుగుపడాలంటే ప్రజల సహకారం చాలా ముఖ్యమని చైర్మన్ అన్నారు. ప్రజలు వారి ఇళ్లలోని చెత్తను మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు అప్పచెప్పాలి లేదా ట్రాక్టర్‌లో వేయాలని... కాలువలలో వేయడం వలన కాలువలు పూడిపోయి నీటి ప్రవాహాలు ఆగిపోయి దోమలకు నిలయంగా కాలువలు ఆరుతున్నాయని పారిశుధ్యం మెరుగుపడాలంటే ప్రజలు సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే వారి దృష్టికి తీసుకురావాలన్నారు.

చైర్మన్‌తో పాటు కౌన్సిలర్ పులి విజయలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, చిలకపాటి లక్ష్మయ్య, పాలూరి ప్రతాపరెడ్డి, ప్రసన్నారెడ్డి పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా పూర్ణ చంద్రరావు, బిజిలిబాబు

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు తుమ్మల పూర్ణచంద్రరావు

ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల బిజిలిబాబు

ఏఐవైఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కార్యదర్శి దోమ రాజారెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల: జిల్లా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి,ఆర్గనైజింగ్ సెక్రటరీగా తుమ్మల పూర్ణ చంద్రరావు, మేకల బిజిలిబాబు, దోమ రాజారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అఖిల భారత యువజన సమాఖ్య బాపట్ల జిల్లా ప్రథమ మహాసభలు బాపట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో జరిగింది. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా ఏసుబాబు దిలీప్, సహాయ కార్యదర్శులుగా నాగరాజు, శ్రీనివాసరావు, సుగుణ రాజు కోశాధికారిగా పోలిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెరిగే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి పోరాటం చేయనున్నట్లు ప్రథమ మహాసభలో ఏవైఎఫ్ నాయకులు ప్రకటించారు. జిల్లాలో నిజాంపట్నం పోర్టు, బాపట్ల మెడికల్ కళాశాల, చీరాల టెక్స్ టైల్ పార్క్ అందుబాటులోకి తీసుకొచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయనున్నట్లు చెప్పారు.

నివాస స్థలాలు, సాగుభూములు ఇవ్వాలి

- 9న తహసీల్దార్ల కార్యాలయాల ఎదుట ధర్నా
- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలోని పేదలకు నివాస స్థలం, సాగు భూములు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. సోమవారం సింగరకొండ మీడియాతో మాట్లాడుతూ ఇళ్లు లేని పేదలకు ఇళ్ళ స్థలాలు, భూమి లేని పేదలకు సాగు భూములు, ఇంటి నిర్మాణం చేసుకునే వారికి రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. ఈ విషయంపై రాష్ట్ర పార్టీ కొనసాగింపు పిలుపులో భాగంగా జనవరి 27 నుండి ఫిబ్రవరి 9 వరకు ప్రజల వద్దకు వెళ్లి అర్జీలు తయారు చేయించి 9న అర్జీలతో జిల్లాలోని అన్ని మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని పార్టీ మండల, నియోజకవర్గ కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు ప్రత్యేక బాధ్యత వహించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం

- హైవేల నిర్మాణాల్లో భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేస్తాం
- కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-సి ఎస్ పురం : మండలంలో జరుగుతున్న హైవే రోడ్ల నిర్మాణంలో భూములు కోల్పోయి నష్టపరిహారం అందని రైతులకు న్యాయం చేస్తామని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన నష్టపరిహారం అందని రైతులతో సమావేశం నిర్వహించారు. ఏఏ గ్రామాల్లో నష్టపరిహారం అందలేదో అలాంటి రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. రోడ్ల నిర్మాణంలో భూములు కోల్పోయి ఇప్పటికీ నష్టపరిహారం అందక అనేక ఇబ్బందులు పడుతున్న రైతులు ఎమ్మెల్యేకు తమ గోడు వినిపించుకున్నారు. సిఎస్పురం డిజిపేట రేగులు చెలక గుంత చన్నంపల్లి గ్రామాలతోపాటు మరికొంతమంది గ్రామాల రైతులు తమకు నష్టపరిహారం ఇవ్వకుండానే రోడ్లు నిర్మిస్తున్నారని తెలిపారు. ఎన్నోసార్లు అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ ఏదో

మిగతా 2లో ...

ఒంగోలు 'కిమ్స్'లో విజయవంతంగా అరుదైన శస్త్ర చికిత్స

పొట్ట నుండి 15 కేజీల భారీ కణితి తొలగింపు

విశాలాంధ్ర -ఒంగోలు : స్థానిక కిమ్స్ హాస్పిటల్ నందు మహిళ కడుపు నుండి 15 కేజీ అతి పెద్ద కణితిను ఆపరేషన్ ద్వారా తొలగించి నట్లు వైద్యులు తెలిపారు. 40 సంవత్సరాల వయస్సు గల మహిళ వారం రోజుల నుండి పసర వాంతులు, కడుపు నొప్పి, పొట్ట ఉబ్బరంతో బాధ పడుతూ కిమ్స్ హాస్పిటల్ నందు గ్యాస్ట్రో, లాప్రోస్కోపీ సర్జన్ డాక్టర్ కార్తీక్ బాబు, గైనకాలజిస్ట్ డాక్టర్ సుజనిని సంప్రదించగా ఆమెకి వైద్య పరీక్షలు నిర్వహించి ఆమె కడుపులో పెద్ద కణితి ఉందని, ఆ కణితి ప్రేగులపై ఒత్తిడి చేయడం వలన పసరవాంతులు అవుతున్నాయని నిర్ధారించారు. డాక్టర్ సుజని, డాక్టర్ కార్తీక్ బాబు, డాక్టర్ ఇమ్రాన్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనూషల వైద్య బృందం ఆమెకు జయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించి ఆ కణితిని తొలగించారు. కణితి చాలా క్లిష్టమైన అవయవాలు అయిన అండాశయం, ప్రేగులు, గర్భసంచి, పెద్దనరాలు గట్టిగా ఆనుకొని ఉందని డాక్టర్స్ తెలిపారు. ఇంతటి భారీ పరిమాణం గల కణితిని అండాశయం నుండి తొలగించడం చాలా అరుదు మరియు క్లిష్ట తరమని కిమ్స్ హాస్పిటల్స్, ఒంగోలు మెడికల్ డైరెక్టర్ డా శ్రీహరి రెడ్డి తెలిపారు. ఇలాంటి అరుదైన వైద్య సేవలు అందించడంలో కిమ్స్ హాస్పిటల్స్ ఎప్పుడూ ముందు ఉంటాయని ఇడి. గిరి నాయుడు తెలిపారు. కిమ్స్ హాస్పటల్స్ సిఓఓ అంకిరెడ్డి సర్జరీని విజయవంతం చేసిన వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

బీసీ కార్పొరేషన్ ఈడబ్ల్యూఎస్ పథకాలకు దరఖాస్తులు చేసుకోండి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలో బీసీ కార్పొరేషన్ ఈడబ్ల్యూఎస్ పథకాలకు సంబంధించి బు ణాలకు ఆయా లబ్దిదారులు ఈనెల 30వ తేదీ నుండి ఓబిఎం ఎంఎస్ ఆన్లైన్ పోర్టర్ నందు దరఖాస్తులు దాఖలు చేసుకోవాలని ఎంపీడీవో డి.సురేష్ బాబు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. 30వ తేదీ ఫిబ్రవరి 5వ తేదీ వరకు నుండి లబ్దిదారులు రుణాల కోసం దరఖాస్తుల చేసుకోవచ్చని ఆయా పోర్టర్ నందు ఆన్లైన్లో ఈ రుణాలకు దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారుకోరారు.

హెల్త్ పెన్షన్ల పరిశీలన

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి మండలంలో మంగళవారం హెల్త్ పెన్షన్ల పరిశీలన జరిగినట్లు ఎంపీడీవో ప్రభాకర్ శర్మ తెలిపారు. హెల్త్ పెన్షన్ల పరిశీలనలో భాగంగా మండలంలో మంచానికే పరిమితమై పెన్షన్లు పొందుతున్న 18 మంది లబ్ధిదారులను ప్రత్యేక వైద్య బృందం మంగళవారం ఇంటింటికి వెళ్లి హెల్త్ పెన్షన్ తీసుకుంటున్న వారిని పరీక్షించారు. వారి ఆరోగ్య స్థితిని పరిశీలించి జిల్లా మెడికల్ అధికారులకు పంపించినట్లు తెలియజేశారు.

9న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్ పిలుపు
- వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కనిగిరి: స్థానిక దరిశి చెంచయ్య భవనం నందు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఏఐవైఎఫ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 22వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 6వ తేది నుండి 9వ తేది వరకు శ్రీకాకుళంలో జరుగుతాయని, తప్పకుండా ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో విద్య, వైద్యం ప్రాథమిక హక్కుగా పొందుపరిచినప్పటికీ వాటిని అమలు చేయకుండా పాలకులు యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ 22వ రాష్ట్ర మహాసభల సందర్భంగా యువతకు ఇచ్చిన హామీలు అమలు పరచాలని నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలుపరిచి యువతకు నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు ఇవ్వాలని ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి యువజన విధానము అమలు చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని అమరావతిని ఫ్రీ జోన్ చేసి 26 జిల్లాల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన తదితర అంశాలపై ఈ రాష్ట్ర మహాసభలలో చర్చలు జరుగుతాయని అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని, కాబట్టి జిల్లా నుండి యువతి యువకులు ఈ రాష్ట్ర మహాసభలకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం 22వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బారావు, పట్టణ కన్వీనర్ నజీముద్దీన్, పూర్ణ చంద్రరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఇర్ఫాన్, ఏఐటియుసి నాయకులు ఖాసీం పీరా పాల్గొన్నారు.

ఉత్తమ ఎంపీడీవో సురేష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మంగళవారం ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు అందుకున్న డి.సురేష్ బాబును జడ్పిటిసి దుంపా రమణమ్మ వైస్ ఎంపీపీ తన్నీరు రాగమ్మ వారి భర్త తన్నీరు మోహన్‌రావులు మర్యాద పూర్వకముగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు షేక్ రంతుల్లా ఎస్‌కె.కరిముల్లా తదితరులు ఉన్నారు.

పశు వైద్య ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని మదుపపల్లె గ్రామంలో మంగళవారం పశు వైద్య ఆరోగ్య శిబిరాన్ని పశు వైద్య చికిత్సకులు డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కూటమి నాయకులు మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి మరియు బుజ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పశు వైద్య ఆరోగ్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ నాగార్జున, పసు సంవర్ధక సహాయకులు కొండారెడ్డి, చాణిక్య, శ్రీనివాసులు, నీలిమ, కర్షిమ, గోపాల్ మిత్ర రవి పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ఒక కారణం చెబుతున్నారే తప్ప తమకు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదని బాధిత రైతులు వాపోయారు. నష్టపరిహారం అందరిని రైతులందరూ కూడా తమ డాక్యుమెంట్లతో దరఖాస్తులు అందజేసినట్లయితే వాటిని పరిశీలించి సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే నష్టపరిహారం వచ్చేలా చూస్తానని బాధితులకు ఆయన హామీ ఇచ్చారు. వీఆర్వో సర్వేయర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రైతులకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు కరెక్ట్‌గా ఉన్నట్లయితే ఆలస్యం చేయకుండా వారి పనులు చేసి పెట్టాలన్నారు. కార్యాలయాల చుట్టూ రైతులను తిప్పుకోవద్దని బాధ్యతగా పనిచేయకుంటే వేటు తప్పదని హెచ్చరించారు. మీ గ్రామాల పరిధిలో నష్టపరిహారం అందని రైతులను గుర్తించి వెంటనే వారికి న్యాయం చేసే విధంగా పనిచేయాలని సూచించారు.

హైవే రోడ్ల నిర్మాణ పనులు పరిశీలన :

మండలంలో జరుగుతున్న 167 బి గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరిశీలించారు. డిజి పేట రేగులచిలుక గుంత చిన్నంపల్లి గ్రామాల పరిధిలో జరుగుతున్న రోడ్ల నిర్మాణంలో నాణ్యత ఏ విధంగా ఉందో పరిశీలించారు. 167 బి హైవే రోడ్డు నిర్మాణంలో ఇల్లు కోల్పోతున్న కృష్ణం నాయన పల్లి గణేష్ని పల్లి గ్రామాల ప్రజలతో ఆయన మాట్లాడారు. రాని వారందరికీ కూడా వీలైనంత త్వరలో పరిహారం అందే విధంగా ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి తహసీల్దార్ పి.వెంకటేశ్వర్లు ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు క్లస్టర్ ఇంచార్జి నాగిసెట్టి చిన్న మాలకొండయ్య షేప్ సొసైటీ జిల్లా అధ్యక్షులు తోడేటి గోపి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయల నారాయణరెడ్డి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు బొబ్బూరి రమేష్ సర్పంచ్ శ్రీరాం పద్మావతి బత్తుల వెంకటాద్రి పి రవికుమార్ రామకృష్ణంరాజు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి మండల తెలుగు యువత అధ్యక్షులు బత్తుల రమణయ్య మసనుబు తిరుపతయ్య పావలి తిరుపతయ్య జి.వెంకట్రామరాజు చావా శేఖర్ జగన్నాథం లక్ష్మి టీ.గురు కృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధికి చొరవ చూపాలి

(మొదటిపేజీ తరువాయి)

అమృతధార పథకం కింద తెప్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందన్నారు. కేంద్రానికి ప్రతిపాదనలు పంపామన్నారు. సాగునీటి కాల్వల బలోపేతానికి చర్యలు తీసు కుంటున్నా మన్నారు. ప్రజలకు మేలు జరిగేలా ప్రజా ప్రతినిధుల సహకారంతో ఆయా నియోజకవర్గాల సమస్యలు పరిష్కరించేలా డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు. కాల్వలలో తూటికాడ తొలగించాలని, మరమ్మతు పనులు వేగంగా చేపట్టాలన్నారు. 92 ఎత్తిపోతల పథకాల కింద 1.07 లక్షల ఎకరాలు పంటలు సాగు అవుతుండగా, 67 పథకాలు మాత్రమే పని చేస్తున్నాయన్నారు. తాత్కాలిక మరమ్మ తులు, శాశ్వత సమస్యల పరిష్కారం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

డిసెంబర్‌లోగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

పిఎంఎవై కింద మంజూరు చేసిన గృహాలు డిసెంబర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి తెలిపారు. కేంద్రం ఇచ్చిన గడువులోగా నిర్మాణాలు చేయలేకపోతే నిధులు మురిగిపోతాయన్నారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో గృహాల నిర్మాణం వేగంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వంద రోజుల పని దినాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రూ.110 కోట్లతో బాపట్లలో ఉపాధి పనులు జరుగుతుండగా, రూ.31 కోట్ల పనులు మిగలడంపై అసహనం వ్యక్తం చేశారు. గడువులోగా లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. కూలి దినాలు పెరగడం ద్వారా నిరుపేదలకు జీవనోపాధి దొరుకుతుందన్నారు. టిపి, ఎఫ్‌వి ఉద్యోగాల భర్తీకి తక్షణమే ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఇప్పటికే ఆయా లేఅవుట్ లలో నిర్మాణం పూర్తిచేసిన గృహాలను ఫిబ్రవరి ఒకటో తేదీన ప్రారంభించాలని మంత్రి చెప్పారు. లేఅవుట్లలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని బాపట్ల జిల్లాలో సమర్ధంగా నిర్వహించడంపై అధికారులను మంత్రి అభినందించారు. ఇసుక తవ్వకాలు, విక్రయాల వద్ద ఎలాంటి సమస్యలు రానివ్వకుండా అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. సూర్యలంక, చీరాల బీచ్ అభివృద్ధిపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.97 కోట్లతో డిపిఆర్ సిద్ధం చేసి కేంద్రానికి నివేదించామన్నారు. సర్వీస్ సెక్టార్లు పెరిగితే ఉపాధి అవకాశాలు, ఆదాయం వృద్ధి అవుతోందన్నారు. ఇందుకోసం రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించేలా సీఎం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. బాపట్ల జిల్లాలో 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, మరో ఏడు వేల మెట్రిక్ టన్నుల సేకరణకు ప్రభుత్వం తాజాగా అనుమతించిందని తెలిపారు. 24 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. మరో 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానుందని చెప్పారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : అధికారులు సమర్థవంతంగా పనిచేసి మండలాన్ని అభివృద్ధి పరంగా పనిచేయాలని మండల పరిషత్‌లో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశం ఎంపీపీ వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరై ఎంపీడీవో వసంత నాయక్ మాట్లాడుతూ అధికారులు సమర్థవంతంగా పనిచేసే మండలాన్ని అభివృద్ధి పథంలో ఉంచాలని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. శాఖల పరంగా అధికారులను తమ నివేదికలు ఇవ్వాలని అన్నారు.

నేడు దివ్యాంగులకు ప్రత్యేక వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరులోని ప్రభుత్వ వైద్యశాలలో ఈ నెల 29వ తేదీ బుధవారం కొమరోలు మండలంలోని దివ్యాంగులకు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లుగా స్థానిక ఎంపీడీవో మస్తాన్ వలి తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం దివ్యాంగులకు అవసరమైన పనిముట్లను ఉచితంగా అందజేస్తారని తెలిపారు. కొమరోలు మండలంలోని దివ్యాంగులు ఈ విషయాన్ని గమనించి గిద్దలూరులోని ప్రభుత్వ వైద్యశాలకు ఉదయం 10 గంటలకు వెళ్లాలని సూచించారు.

ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-పుల్లచెరువు : మండలంలోని మరివేముల గ్రామంలో పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరమును నిర్వహించారు. డాక్టర్ నాగూర్ మీరా మాట్లాడుతూ పశు వైద్య శిబిరములో భాగముగా గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందు తాపించటం జరిగిందన్నారు. లేగ దూడలకి నులిపురుగు మందు తాపించటం అనారోగ్యం గల పశువులను పరీక్షించి తగిన మందులు ఇవ్వటం జరిగింది తెలియజేసారు. గర్భకోస పరీక్షలు, చుడి పరీక్షలు నిర్వహించడం, సుమారుగా 25 దూడలకు నులిపురుగులు మందు, 3000 గొర్రెలకు నట్టల మందు, 8 చుడిపరీక్షలు, 30 అనారోగ్యము గల పశువులను పరీక్షించటం జరిగింది.రేపు ఐటీ వరం -2 అర్‌బికె.రెంటపల్లి గ్రామంలో పశు వైద్య శిబిరం జరుగుతుందని అందరు ఉపయోగించు కోవాలని అన్నారు. ఈ పశు వైద్య శిబిరంకు మండల పశువైద్య అధికారి డాక్టర్ నాగుల మీరా, పశువైద్య సహాయకులు పాల్గొన్నారు.

'ఈ పంట' నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని నల్లగుంట, కొర్రప్రోలు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామాలలో సాగు చేసిన మినుము మరియు జొన్న పంటలను సందర్శించడం జరిగింది.అలాగే ఈ కార్యక్రమంలో రబీ కాలంలో సాగు చేసిన పంటలను ఈ పంట నమోదు చేసుకొని, ఈ కేవైసీ తప్పనిసరిగా చేపించు కోవాలని, అలాగే ప్రతి రైతు కు ఫార్మర్ రిజిస్ట్రీ అప్ ద్వారా, గుర్తింపు కార్డు లను, గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా పొలం ఉన్న ప్రతి రైతు కు గుర్తింపు కార్డులను ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చిన ,పిదప గ్రామం లోని రైతులకు మంజూరు చేయడం జరుగుతుంది. ఈ గుర్తింపు కార్డు ఉన్న రైతులకు మాత్రమే వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ఇన్పుటసబ్సిడీ, పంటలబీమా పథకం, ఈ పంట నమోదు పథకాలు వర్తిస్తాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మల్లు నాయక్, రైతులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన, పరోపకారం ఆర్యవైశ్యుల సుగుణాలు

డాక్టర్ చీదేళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : దైవభక్తి ఆధ్యాత్మిక చింతన, పరోపకారం, సేవా తత్పరత తదితర సుగుణాలకు చిరునామా ఆర్యవైశ్యులని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు(ఏపీ) కళావిభూషణ్ డాక్టర్ చీదేళ్ల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపే ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి అమ్మవారని చెప్పారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తామని ఎన్నికల ముందు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి తమ మేనిఫెస్టోలో పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. ఐతే ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోనికి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జీవో విడుదల చేసిందని వివరించారు. ఈ సంవత్సరం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 31వ తేదీన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా పెనుగొండలోని అమ్మవారి ఆలయంలో నిర్వహించనున్నట్లు ఉత్తర్వులు జారీ చేయడమే కాకుండా, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెనుగొండ పుణ్యక్షేత్రాన్ని సందర్శించి అమ్మవారి ఆశీస్సులు పొందనున్నట్లు చెప్పారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొని అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు, ఆర్యవైశ్యుల మనోభావాలను ఎప్పటికప్పుడు కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తూ ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించడంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్, మాజీ మంత్రి టీజీ వెంకటేష్ లకు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు (ఏపీ) కళా విభూషణ్ డాక్టర్ చీదేళ్ళ నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : గ్రామాల్లో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను పశుపోషకులు కాపరులు సద్వినియోగం చేసు కోవాలని గొట్లగట్టు పశువైద్య అధికారిని రాజ్యలక్ష్మి కోరారు. మంగళవారం మండలంలోని చిన మన గుండం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ, ఈ శిబిరంలో 25 82 గొర్రెలు మేకలకు 52 దూడలకు నట్టల నివారణ మందు తాపించామన్నారు, మూడు గేదెలకు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్ ఇచ్చామని అనారోగ్యంలో ఉన్న 21 పశువులకు మందులు పంపిణీ చేశామన్నారు. పోషకులు కాపర్లకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లా కోటేశ్వరరావు, చెరుకూరి చెన్నకేశవులు, ఎం రాంబాబు, పి.సుబ్బారావు, వెటర్నరీ లైవ్ స్టేటస్ వరలక్ష్మి, పశు వైద్య సహాయకులు బరిగ శ్రీనివాసులు, మెగావత్ శివాజీ నాయక్ ఆఫీసర్ అటెండర్ స్థానికము వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు తాము సాగు చేసిన వరిలో సస్య రక్షణ చర్యలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫారుక్ అన్నారు. మండలంలోని పులిపాడు, పెద ఉల్లగల్లు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పొలాలను పరిశీలించి ప్రస్తుతం పంటలో తీసుకోవలసిన సస్య రక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా కంది పంట సాగు చేసిన రైతులు తమ పంటలను అమ్ముకునేందుకు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి పంట నమోదు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం కందులు క్వింటా మద్దతు ధర7550 రూపాయలుగా ఉన్నదని, రైతులు తమ యొక్కయునిక్ ఐడి కొరకు తమ పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు క్రాంతి రత్న, ఆంజనేయులు, గ్రామ పశుసంవర్ధక శాఖ సహాయకులు, మత్స్యశాఖ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

అక్షరాస్యతను పెంచాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లలచెరువు మండల పరిషత్ కార్యాలయం నందు వయోజన విద్య కార్యక్రమంలో ఉల్లాసం ద్వారా నిరక్షరాసులను అక్షరాస్యులుగా మార్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎంపీడీవో వసంత నాయక్ అన్నారు. మండలంలో డ్వాక్రా మహిళా సంఘాల్లోని 227 మంది, చాపలమడుగు, రెంటపల్లి, తెల్లగట్ల, నాయుడు పాలెం, 872 మంది మండల వ్యాప్తంగా మొదటి జాబితాగా నిరక్షరాసులుగా గుర్తించినట్లు తెలిపారు. 100శాతం అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు 87 మంది వాలంటీర్లు నియమించినట్లు తెలిపారు. ఒక్కోవాలంటుకు పదిమంది చొప్పున కేటాయించి సామాజిక బాధ్యతగా అక్షరాసులుగా తీర్చిదిద్దాలని వయోజన విద్య సూపర్వైజర్ వెంకటేశ్వర్లు అన్నారు, కార్యక్రమంలో ఎంపీపీ వెంకటయ్య, ఏపీఎం ఎన్ వెంకటయ్య, సర్పంచులు ఎంపీటీసీలు, వివిలు వాలంటరీ టీచర్స్ పాల్గొని పెన్సిల్ పుస్తకాలు పంపిణీ చేశారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని కే.అగ్రహారం గ్రామంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామంలోని ప్రజలు కోరుతున్నారు. అగ్రహారానికి చుట్టుపక్కల గ్రామాలనుంచి ప్రజలు అవసరం నిత్యం అగ్రహారానికి ఎక్కువగా వస్తుంటారు. అందువల్ల కూడలి రద్దీగా ఉంటుంది. వాహన చోదకులు స్పీడ్‌గా వస్తున్నందువల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నచోట స్పీడ్ బేకర్స్, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామాలను ప్రజలు కోరుతున్నారు. సంబంధించిన అధికారులను పట్టించుకోని స్పీడ్ బ్రేకర్స్ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లయితే ప్రమాదాలు నివారించవచ్చు.

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

రిజిస్టర్డ్ ఆఫీస్ : 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా, రీజినల్ ఆఫీస్: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.54-20-10/1ఎ, ప్లాట్ నం: 43, 3వ అంతస్తు, ఎస్బీఐ బ్యాంక్ ఎదుట, మెయిన్‌రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు పిలుపు నిస్తూ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. హామీ పెట్టబడిన ఆస్తిని విడిపించు కోడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు ఈ కింద పేర్కొన్న బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణఖాతా సంఖ్య	డిమాండ్ నోటీసు తేదీ & బాకీ మొత్తం	స్వాధీనత తేదీ
1	**1. శ్రీ నాగూర్‌బాషా షేక్ ... రుణగ్రహీత. 2. శ్రీ అబ్దుల్ రషీద్ షేక్ ...సహ-రుణగ్రహీత. 3. శ్రీ తహీరున్ షేక్...2వ సహ-రుణగ్రహీత. అందరి నివాసం:** ఆర్/ఓ. డోర్ నెం:- 4-193-29-/సి, హనుమంతరావు కాలనీ, మార్టూరు, ప్రకాశం,అద్దంకి, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్, ఇండియా- 523301.లోన్ అక్కౌంట్ సం: **AP/VWD/VJDA/A000000606.**	**19-09-2024, & రూ.8,14,230/- (ఎనిమిది లక్షల పధ్నాలుగు వేల రెండు వందల ముప్పై రూపాయలు మాత్రమే)**	**25-01-2025**
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : బాపట్ల జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూరు ఎస్ఆర్ఓ, మార్టూరు మండలం, మార్టూరు గ్రామం, అసెస్‌మెంట్ నం.1417, కొత్త డోర్ నం.4-405, పాత డోర్ నం.4-193/32, డి.నం.408లో ఉన్న 132.88 చదరపు గజాలు లేదా 111.10 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన పాక్షికంగా పూర్తయిన ఆర్.సి.సి. భవనం మరియు భూమి మొత్తంగా. హద్దులు: తూర్పు: బజార్-26అ॥లు, దక్షిణం: బజార్-46 అ॥లు, పడమర: షేక్ సత్తార్ ఆస్తి-26 అ॥లు, ఉత్తరం: పఠాన్ గాలీబా ఆస్తి-46 అ॥లు. రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నం.28905/2022 తేదీ: 19.11.2022, ఎస్ఆర్ఓ నరసరావుపేట		

తేదీ : 29.01.2025, ప్రదేశము : బాపట్ల సం/-(అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

దివ్యాంగులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-సింగరాయకొండ : ప్రకాశం జిల్లా సింగరాయకొండలో మంగళవారం విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన ఉపకరణముల మంజూరు నిమిత్తం గుర్తింపు శిబిరం జరిగింది. ప్రకాశం జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ జి.అర్చన ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అలిమ్‌కో సారధ్యంలో ఈ శిబిరం నిర్వహించారు. సింగరాయకొండ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది దివ్యాంగులు పాల్గొని వారికి అవసరమైన

ఉపకరణముల కొరకు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ ఎంపీడీవో, విద్యాశాఖ అధికారి మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమ నిర్వహణకు తమ వంతు సహాయ సహకారాలు అందించారు. యువ నేస్తం ఫౌండేషన్ వారు ఉచిత భోజన వసతి కల్పించారు. అసిస్టెంట్ డైరెక్టర్ మరియు జిల్లా మేనేజర్ జి అర్చన మాట్లాడుతూ దివ్యాంగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ శిబిరంలో బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్స్, వీల్ చైర్స్,చంక కర్రలు, ట్రై సైకిల్‌తో పాటు వయోవృద్ధులకు చేతి కర్రలు చెవిటి మిషన్ అందజేయడం కోసం సంబంధించిన అలింకో సంస్థకు సంబంధించిన టెక్నికల్ సిబ్బంది కొలతలు తీసుకున్నట్లు తెలిపారు. త్వరలో గుర్తించిన ఉపకరణములను లబ్ధిదారులకు అందజేస్తామని ఆమె వివరించారు.

మద్యం షాపులకు నోటిఫికేషన్

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : నూతన మద్యం పాలసీలో భాగంగా గీత కులాలకు సంబంధించిన మద్యం దుకాణాల నోటిఫికేషన్‌ను జారీ చేసారని మార్కాపురం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యం.వెంకట్ రెడ్డి తెలిపారు. మార్కాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మార్కాపురం మున్సిపాలిటీలో గౌండ్ల కులమునకు ఒక మద్యం దుకాణం, మార్కాపురం రూరల్ మండలంలో ఈడిగ కులమునకు ఒక మద్యం దుకాణం, మొత్తం 2 మద్యం దుకాణాలకు లైసెన్సుల జారీకి కసరత్తు ప్రారంభం అయ్యిందన్నారు. ప్రకాశం జిల్లాకి సంబంధించిన వ్యక్తులు మాత్రమే ఈ మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని, మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో గౌండ్ల కులముకు చెందినవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అలాగే మార్కాపూర్ రూరల్ మండలంలో ఈడిగ కులముకు చెందినవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు మరియు ఒకే వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా పెట్టుకోవచ్చని అయితే ఒక్కో దరఖాస్తుకు రూ.2 లక్షలు చొప్పున నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుము చెల్లించాలని వివరించారు. దరఖాస్తు దారులు తమకు సంబంధించిన సబ్ కాస్ట్ సర్టిఫికెట్‌ను సమర్పించవలెనని తెలిపారు. ఈ రెండు మద్యం దుకాణాల దరఖాస్తులు మూడు విధాలుగా సబ్మిట్ చేయవచ్చని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. పూర్తి ఆన్ లైన్ విధానంలో డెబిట్,క్రెడిట్ కార్డులతో పాటు నెట్ బ్యాంకింగ్ పేమెంట్ పద్ధతి ద్వారా పూర్తి చేయవచ్చున్నారు. హైబ్రిడ్ విధానంలో వివరాలు నింపిన తరువాత సిఎఫ్ఎంఎస్ ద్వారా ఎస్‌బిఐ నుండి చలానా వినియోగించి దరఖాస్తును సబ్మిట్ చేయాలన్నారు. మూడో పద్ధతిలో డీడీ తీసుకుని నేరుగా రాష్ట్రంలోని ఎక్సైజ్ స్టేషన్‌కు వచ్చి అప్లికేషన్ పొందవచ్చని తెలిపారు. డీడీ నంబర్ ఆధారంగా ఎక్సైజ్ అధికారులు వెరిఫై చేసి వారి రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించామని, ఫిబ్రవరి 5 సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు. కలెక్టర్ నేతృత్వంలో ఫిబ్రవరి 7న లాటరీ తీసి లైసెన్సులు ఇస్తామని తెలిపారు.

కనిగిరి డిపోకు తాగునీటి కూలర్ అందజేత

విశాలాంధ్ర - కనిగిరి: కనిగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే భూతలపల్లి రామ సుబ్బారెడ్డి కుమారుడు మాలకొండ రెడ్డి మంగళవారం తాగునీటి కూలర్‌ను కనిగిరి ఆర్టీసీ డిపోకు ఉచితంగా అందజేశారు. డిపో మేనేజర్ సయానా బేగం మాట్లాడుతూ కనిగిరి డిపో నుండి ఎంతోమంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని డిపోలో సరైన తాగునీటి వసతి లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని... మాలకొండ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సహృదయంతో తాగునీటి కూలర్‌ను ఉచితంగా అందజేయడం జరిగిందని... అలాగే డిపో పైన వాటర్ ట్యాంక్ నిర్మించి ట్రాక్టర్ సహాయంతో సాగర్ వాటర్‌ను ట్యాంకుకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సయానా బేగం, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు, కూలీలకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని స్థానిక ఎస్సై అనుక్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆర్ దామోదర ఆదేశాల మేరకు మంగళవారం నాడు మండలంలోని పొన్నలూరు గ్రామంలో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించరాదని నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. మోటార్ వెహికల్ నిబంధనలను అతిక్రమించి వాహనం నడుపుతున్న వారికి జరిమానాలు విధించి వెంటనే అంతర్జాలం ద్వారా ఆ జరిమానాలను వాహనదారులచేత చెల్లింపజేశారు. ఎస్సై మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఎస్పీ ఆదేశాలతో వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని వాహనదారులను హెచ్చరించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుండా ఆటో డ్రైవర్లు క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వాహనదారులు మీ వాహనంపై పెండింగ్‌లో ఉన్న చలానాలను వెంటనే చెల్లించాలని ఆదేశించారు. గడువు దాటిన తర్వాత కూడా చెల్లించనప్పటికీ ఆ వాహనం పోలీసుల తనిఖీలలో పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేసి జప్తు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనాల యజమానులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని అలా వాహనాలు మైనర్లకు ఇచ్చి ప్రోత్సహిస్తే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. వాహన దారులందరూ ట్రాఫిక్ నిబంధనను పాటిస్తూ పోలీస్ వారికి సహకరిస్తూ వాహనాలు నడపాలని హెచ్చరించారు. ఎస్సై తోపాటు సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఈ సంవత్సరం మార్చి నెలలో జరగనున్న పబ్లిక్ పరీక్షల సందర్భంగా హెచ్.ఎం.పాడు, మహమ్మదాపురం, వాలిచర్ల, పెద్ద గొల్లపల్లి, ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు డిసిఈబి స్టడీ మెటీరియల్ ను కనిగిరి వైఎస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం చిట్యాల వెలుగొండారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి, పలువురు ప్రముఖులు పంపిణీ చేశారు. ఎంఈఓ పెద్ది రాజు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, మాట్లాడుతూ చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి చేస్తున్న స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం విద్యార్థులకు మరింతగా ఉపయోగ పడుతుందని, ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపయోగ పడుతుందని తెలిపారు. అలానే మండల వైసీపీ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి తన తాత పేరుతో ట్రస్ట్ నెలకొల్పి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సొంత మండల విద్యార్థులకు తోడ్పడటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్లు ట్రస్ట్ చైర్మన్ శ్రీ చిట్యాల విజయ భాస్కర్ రెడ్డిని శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులురెడ్డి,ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇన్చార్జి కస్తాల బాలాజీ, మధురెడ్డి, చిన్న, లింగేశ్వరావు,రాజా. రాజాగురుప్రసాద్, రమణారెడ్డి పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే గ్రామాభివృద్ధి

టీడీపీ నేతలు పువ్వాడి, యారవ

విశాలాంధ్ర-పామూరు : గ్రామాలలో అభివృద్ధి ని గత వైసిపి పాలన నిర్లక్ష్యం చేసిందని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాలలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నా రని మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యువ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు అన్నారు. మండలం లోని కోడిగుడ్లపాడు పంచాయతీ జంగాలపల్లి గ్రామంలో గంగమ్మ తల్లి దేవస్థానం రహదారికి ఐదు లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డుకు మంగళవారం సర్పంచ్ దారపునేని కొండబాబు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. అనంతరం గోకులం షెడ్ల ప్రారంభోత్సవం చేశారు. మాట్లాడుతూ పాడి పరిశ్రమపై ఆధారపడిన పశుపోషకులకు గోకులం షెడ్లను, ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ఉచితముగా మందులు కూడా ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, టిడిపి ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, ఇర్రి కోటిరెడ్డి, బద్దిపూడి మార్క్, గుంటుపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.

పశు ఆరోగ్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-పామూరు : ప్రభుత్వం ఉచితముగా నిర్వహిస్తున్న పశు ఆరోగ్య వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగించుకోవాలని మోపాడు ప్రాజెక్ట్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్యలు అన్నారు. మంగళవారం మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. మండల పశు వైద్యాధికారి సాయి మాట్లాడుతూ పశువులకు, జీవాలకు వ్యాధులు దరి చేరకుండా ముందస్తుగా వ్యాధి నిరోధక టీకాలను ప్రభుత్వం ఉచితంగా వేయిస్తుందన్నారు. జీవాలకు నట్టల నివారణ మందు తాపించారు. పశువులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంబాలదిన్నె పశువైద్యాధికారి సిద్దయ్య, టిడిపి నాయకులు ఏలూరి నరసింహారావు, మాజీ ఎంపీటీసీ గోళ్ళ కొండయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు యాదాల చెన్నకేశవులు, పోక ప్రసాద్ పాల్గొన్నారు.

వ్యాధుల నివారణకు వైద్య శిబిరం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : గేదెలకు గొర్రెలుమేకలకు సీజన్లో వచ్చువ్యాధుల నివారణ కొరకే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పశు వైద్య శిబిరం చేపట్టిందని డాక్టర్ పాకల చిరంజీవి అన్నారు. మండలంలోని మైనంపాడు గ్రామం నందు పశు సమర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పశు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ పాకల చిరంజీవి నాలుగు వేల ఐదు వందల గొర్రెలు మేకలు 45 గేదెలు 38 దూడలు కునట్టల నివారణ మందు తాగించారు. పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి పశు పోషకులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ గుండవరపు సుబ్బారావు గొర్రె కాపరుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిలారి పెద్దబ్బాయి పశు వైద్య సహాయకులు వి.ప్రసన్న లక్ష్మి కె శైలజ రైతులు తదితరులు పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-పిసిపల్లి : పిసిపల్లి మండలంలోని లక్ష్మక్కపల్లి మరియు గుంటుపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావు నిర్వహించారు. పంటలపై వచ్చే తెగుళ్ల పురుగుల నివారణ గురించి అవగాహన కల్పించారు.

ముందస్తు సమాచారాన్ని సేకరించాలి

- ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : ముందస్తు సమాచారాన్ని వేగవంతంగా సేకరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి నిఘా విభాగ పోలీస్ సిబ్బందికి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ంలో జిల్లా నిఘా విభాగ పోలీసులతో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు.నిఘా విభాగంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ముందస్తుగా నిగూఢ రహస్య సమాచారం సేకరించవలసిన విధానం, వ్యవహరించవలసిన తీరు తదితర విషయాల గురించి సమీక్షించి తగిన సూచనలు, మెళకు వలు తెలియ జేశారు. పోలీస్ శాఖ సమర్థవంతంగా విధులు నిర్వహిం చేందుకు, అసాం ఘిక కార్యకలాపాలు కట్టడి చేయడా నికి ముందస్తు సమాచారం వేగవ ంతంగా సేకరించడం కీలకమని ఎస్పీ తెలిపారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల అమ్మకం,వినియోగం వంటి వాటి మీద ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా పేకాట, కోడిపందాలు వంటి ఇతర అసాంఘిక కార్యకలాపాలు గురించిన ముందస్తు సమాచారం ఉన్నతాధికారులకు అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. కచ్చి తత్వంతో కూడిన సమాచారం వేగవంతంగా సేకరించి అందించాల న్నారు. ఎవరైనా విధులలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన, నిగూఢ రహస్య సమాచారం సేకరిం చడంలో అలసత్వం వహించిన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరిం చారు. ఈ సమావేశంలో ఎస్.బి సిఐ నారాయణ, జిల్లా ఎస్.బి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చౌడు భూములను జిప్సంతో శుద్ధి చేసుకోవాలి

విశాలాంధ్ర-యద్దనపూడి : రైతులు చౌడు భూములను జిప్స ంతో శుద్ధి చేసుకోవాలని వ్యవసా యశాఖ అధికారి ఎన్.మేరమ్మ అన్నారు. మండలంలోని పోలూ రు, శ్యామల వారిపాలెం గ్రామా లలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వ హించారు. ఆమె మాట్లాడుతూ రైతులు తమ పొలాలలో మట్టి నమూనాలు తీసి ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి భూసార పరీక్షలు చేయించుకోవాలని, అధికారులను సంప్రదించి సిఫారసు మేరకు, ఎరువులు వాడుకొని భూమి కాపాడుకోవాలని, బీడు భూములను జిప్సంతో బాగు చేసు కొని, భూమి ఆరోగ్యాన్ని కాపాడవ లసిన బాధ్యత రైతుపై ఉంటుందని, రసాయన ఎరువుల వాడకం తగ్గించాల న్నారు. రాయపాటి సీతయ్య, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : పశువుల ఆరోగ్యం పట్ల పశు పోషకులు జాగ్రత్తలు తీసుకో వాలని కొత్తపాలెం సర్పంచ్ కొక్కిలిగడ్డ రవి సూచించారు. మంగళవారం మండలంలోని కొత్తపాలెం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరంను సర్పంచ్ రవి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పోషకుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు పశుపోషకులకు ఎంతగానో దోహదపడతాయన్నారు. కూచిన పూడి పశువైద్యాధికారి డాక్టర్ ఎం.హేమ ప్రియ మాట్లాడుతూ రైతులందరూ గేదె లకు సకాలంలో టీకాలు వేయిం చాలని, గొర్రెలకు, మేకలకు బొబ్బ టీకాలు వేయించాలని చెప్పారు.ఈ చలికాలంలో గేదలు,పడదూడలు ఎక్కువగా ఎదకు వస్తాయని వాటిని ఈ సమయంలో కట్టిస్తే త్వరగా చూడి నిలబడుతుందని చెప్పారు.పెయ్యి దూడలను పుట్టించే వీర్యం పశువైద్యశాలల్లో అందుబాటులో ఉందని దీనిని వినియోగించుకోవాలని చెప్పారు.బహువార్షిక పశుగ్రాసాల సాగును పశు పోషకులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి ప్రతి నిధులు శ్రీనివాసరావు, గోవర్ధన్, పున్నయ్య శాస్త్రి, సంగమేశ్వర శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలపాలెంలో క్షేత్ర సందర్శన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు అందరికీ అందాలంటే రైతుల ంతా తప్పని సరిగా ఈ పంట నమోదు, ఈ కేవైసీ చేయిం చు కోవాలని మండల వ్యవసాయ అధికారి ఏ.మహేష్ బాబు తెలిపారు. మండల పరిధిలోని బలు సులు పాలెం తుమ్మలపాలెం గ్రామాలలో రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ,అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు సబ్సిడీపై డ్రోన్లు పొందే అవకాశం ఉందన్నారు. అనంతరం వేరుశనగ పంటను సందర్శించి పంటలో తుప్పు తెగులు గమనిం చారు. దీని నివారణకు 400 గ్రాముల మాన్కోడ్ ముందును ఎకరానికి లేదా 250 లీటర్లు ట్రీడీ మార్క్ లేదా 200 ఎం.ఎల్ జోల్ ముందును ఎకరానికి పిచికారి చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామ వ్యవసాయ సహ యకులు ద్రాక్షాయిని, పద్మజ, గ్రామ రైతులు న్యాచురల్ ఫామింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నన్నపనేని వెంకట్రావు వర్ధంతి

విశాలాంధ్ర-వేమూరు : జంపని చక్కెర ఫ్యాక్టరీలో నన్నపనేని వెంకట్రావు వర్ధంతిని ఫ్యాక్టరీ కార్మిక ఉద్యోగులు నిర్వహించారు. ఫ్యాక్టరీ ఆవరణలో ఆయన విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఫ్యాక్టరీ కార్మిక సంఘం నాయకుడు బసివి రెడ్డి మాట్లాడుతూ జంపని చక్కెర ఫ్యాక్టరీ నిర్మాణా నికి వెంకట్రావు ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ ప్రాంత రైతుల ప్రయోజ నాలను దృష్టిలో ఉంచు కొని చక్కెర ఫ్యాక్టరీ నిర్మాణం చేశారని గుర్తు చేసుకు న్నారు. కార్మికులు వట్టిప్రోలు యోబు, ఆర్.సాంబశివరావు, జాస్తి ప్రసాదు, నిరీక్షణరావు, ముత్తయ్య, పల్లా వాసుదేవరాయుడు పాల్గొన్నారు.

కుంకుమ తెగులుపై నివారణ

విశాలాంధ్ర - అద్దంకి : శనగలో కుంకుమ తెగులుపట్ల అప్రమత్తంగా ఉండా లని ఏడిఏ ధనరాజ్ రైతులకు సూచించారు. మంగళవారం మండల ంలోని మణికేశ్వరం, కొంగపాడు గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమ ంలో ఏడిఏ మాట్లాడుతూ కుంకుమ తెగులు నివారణకు హెక్సా కోనజోల్ మందును ఎకరాకు 400 ఎంఎల్ పిచికారి చేయాలన్నారు.ఏవో వెంకటకృష్ణ మాట్లాడుతూ రైతులు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర - మార్టూరు : ప్రభుత్వం మంజూరు చేయ నున్న బీసీ కార్పొరేషన్ లోన్ల కొరకు జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 5 లోపు అభ్య ర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో వై.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 6,7 తేదీలలో దరఖా స్తుల పరిశీలన జరుపనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపిక చేయబడిన అభ్యర్థులను బ్యాంకు అధికారులతో కలిసి ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇంట ర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు ఆయా కేటగిరీల వారీగా యూనిట్లు మంజూరు చేయనున్నామని ఆయన తెలిపారు.

మొక్కజొన్నలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర - వేమూరు : మొక్కజొన్న సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సునీత తెలియజేశారు.మంగళవారం మండలంలోని జంపని గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు పలుసూచనలు అందజేశారు.మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు హిమామిషన్,బెంజిట్ 100 గ్రాములు ఎకరాకి వాడాలన్నారు. హెక్స కానజోల్,రబ్బర్ పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మద్యం షాపులకు దరఖాస్తులు అందించాలి

విశాలాంధ్ర-పర్చూరు: ప్రభుత్వం కల్లు గీత కులాలకు 10 శాతం రిజర్వే షన్ ద్వారా మద్యం షాపులకు టెండర్లు ఆహ్వా నించటమైనదని పర్చూరు ఎక్సైజ్ పోలీసుస్టేషన్ సీఐ ఎం.భుజంగరావు మంగళవారం ప్రకటనలో తెలి పారు. పర్చూరు స్టేషన్ పరిధిలో ఇంకొల్లు మండలంలో గౌడ కుల స్తులకు షాపును అనుమతించారని, బాపట్ల జిల్లాలో ఉన్న గౌడకులస్తులు దరఖా స్తులు అందించటానికి అర్హులని తెలిపారు. ఫిబ్రవరి 5వరకు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా గాని, తమ కార్యాలయంలో కాని స్వీకరి స్తారని, 7న బాపట్ల కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో లాటరీ ద్వారా షాపును కేటా యిస్తారని సీఐ తెలిపారు. లైసెన్స్ ఫీజు 2024-25సంవత్సరానికి రూ.18.33 లక్షలు, 2025- 26కు రూ.30.25 లక్షలుగా నిర్ణయిం చారని తెలిపారు. దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలుగా నిర్ణయించారని, ఔత్సాహికులు దరఖాస్తులు అందిం చాలని, వివ రాలకు 9440902496 సంప్రదించాలని సీఐ తెలిపారు.

ఉత్తమ పోలీసుకు అభినందన

విశాలాంధ్ర-చీరాల : పోలీసు శాఖలో ఉత్తమ సేవలు అందించిన చీరాల డీఎస్పీ మొహమ్మద్ మోయిన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ప్రతిభా పురస్కారం అందించిన సంద ర్భ ంగా దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ ఆయనను అభినందించారు. మంగళవారం చీరాల డీఎస్పీ కార్యాల యంలో ఉత్తమ అధికారిగా జిల్లా అధికారులచే ప్రశంసా పత్రం అందుకున్న డీఎస్పీ మొయిన్ అభినందించారు. ఈ సంద ర్భంగా డీఎస్పీ మొయిన్ మాట్లాడుతూ అవా ర్డులు బాధ్యతను పెంచుతా యని ఈ సేవా పురస్కారం ద్వారా తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలుచేస్తూ మరింత మెరుగైన సేవలు ప్రజలకు అందిస్తానన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ ఆర్గనై జేషన్ అధ్యక్షులు చంద్ర శేఖర్, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సర్పంచ్‌కి అభినందనలు

విశాలాంధ్ర - కర్లపాలెం : న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బాపట్ల జిల్లా నుంచి విశిష్ట అతిథిగా పాల్గొని వచ్చిన కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి శ్రీనివాస రెడ్డి దంపతులను సచివాల యం కార్యాలయం వద్ద ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ ఐనంపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, చీరాల సత్య నారాయణరెడ్డి తదితరులు శాలువా పూలమాలలతో సన్మానించారు. కార్య దర్శి మురళీ కృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నక్కబొక్కలపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని నక్క బొక్కల పాడు, మల్లయ్య పాలెం గ్రామాలలో మంగళ వారం పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఎస్‌పీపీ కుమారి వరి, మొక్క జొన్న పంటలను పరిశీలించారు. వ్యవసాయాధి కారి మాట్లాడుతూ వరి పంట గింజ పాలుపోసుకొనే దశలో ఉన్నపుడు మంచు వాతావరణం వలన మానుగాయ తెగులు వచ్చే అవకాశం ఉందని దీని నివారణకు కార్బండిజం ఎకరాకు 300 గ్రాలు పిచికారి చేసుకోవాలని తెలిపారు.మొక్కజొన్నలో ఆకు ఎండు తెగులు కనిపిస్తుందని రైతులు అప్రమత్తంగా ఉండి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.నివారణకు కాంటాఫ్ 400 ఎంఎల్ ఎకరానికి పిచికారి చేసుకోవాల న్నారు. మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు మాట్లా డుతూ వచ్చే నెలలో రైతులకు ప్రత్యేక గుర్తింపు (ఐడి) నెంబర్లను గ్రామాలలోని వీఏఏలు అగ్రి స్టాక్ యాప్ ద్వారా క్రియేట్ చెయ్యడం జరుగుతుందని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు ఆధార్ కార్డుతో పని లేకుండా ఈ ఐడి నెంబర్‌తో అన్ని పథకాల లబ్ధికి ఉపయోగించుకోవచ్చున్నారు. రైతుల ందరు తప్పనిసరిగా సాగు చేసిన పంటలను ఈ క్రాప్‌లో నమోదు చేయించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వీఏఏలు లక్ష్మణ్,సుభాని రైతులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com బుధవారం 29 । జనవరి । 2025

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

విశాలాంధ్ర-కొల్లూరు : రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే వాహన చోదకులు తప్పనిసరిగా రహదారి నిబంధనలను పాటించడం అవసరమని జిల్లా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ పి. ప్రసన్న కుమారి అన్నారు. మంగళవారం కొల్లూరు ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్‌లో నిర్వహించిన జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో ఆమె పాల్గొని వాహన చోదకులుకు పలు సూచనలు చేశారు. వాహనాల యజమానులు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, లైసెన్స్ వ్యక్తులను మాత్రమే డ్రైవర్‌లుగా నియమించుకోవాలన్నారు. వాహనదారులు నిబంధనలు పాటించని పక్షంలో ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఉన్నందున వారి కుటుంబాలతో పాటు, ప్రమాదలకు గురైన వ్యక్తుల కుటుంబాలు సైతం తీవ్రనష్టానికి గురవు తాయన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వాహనాలను నడపాలన్నారు. జిల్లాఅసిస్టెంట్ మోటంగ్‌వెహికల్ ఇన్స్పెక్టర్ పి. అంకమ్మరావు, కొల్లూరు ఎస్ఐ జి. ఏడుకొండలు, డాక్టర్ నరేంద్ర, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాత సుధాకర్ పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు అందజేత

విశాలాంధ్ర-నిజాంపట్నం: నిజాంపట్నం హార్బర్ వెళ్లే రహదారి పక్కనే ఉన్న మూడు పూరీల్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆ దగ్ధమైన పూరీ ఇల్లులో ఒకటి నాయుడు గోపికి చెందిన ఫైబర్ బోటులో కళాసులుగా పని చేస్తున్న నలుగురు నివాసం ఉంటున్నారు. దీంతో ఆ కళాసులకు చెందిన సామాగ్రి, ఇతర వస్తువులతో పాటు నాయుడు గోపికి చెందిన సుమారు రూ.1.30 వేలు విలువైన ఇంజన్, వలలు మొత్తం పూర్తిగా కాలిపోయాయి. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, నియోజకవర్గ టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం నిజాంపట్నంలో జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, టీడీపీ నాయకులు పీత సాయి బాబు, లంకే మీరయ్యలు కలిసి బాధిత కళాసులకు దుస్తులు, నిత్యవసర సరుకులు అందజేశారు. నాయుడు గోపి, వెంకటేశ్వరరావు, ఉన్నారు.

బోట్లు నిలుపుకోవడానికి పాట్లు పడుతున్నాం

- రొయ్యల హెచరీస్ వల్ల ఉపాధి కోల్పోతున్నాం
- అడవి పంచాయతీ రామచంద్రపురం ప్రాంత మత్స్యకారుల ఆవేదన
- జనవాణిలో అర్జీ అందజేత

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సముద్ర తీరంలో బోట్లు నిలుపుకోవాలంటే పాట్లు పడాల్సి వస్తుందని బాపట్ల మండలం అడవి పంచాయతీ రామచంద్ర పురం మత్స్యకారులు బాపట్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాసరి యేసుబాబు వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.మత్స్యకారుల ప్రధాన సమస్యను యేసుబాబు బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ దృష్టికి తెలిపారన్నారు. జనసేన పార్టీ ముఖ్య కార్యాలయం మంగళగిరిలో నిర్వహించి జనవాణి కార్యక్రమంలో 150 మంది గ్రామస్తులు కలిసి వారి సమస్యను ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర వరపు విజయ్‌కుమార్, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ కమి షనర్‌కి మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యను నామన వెంకట శివన్నారాయణ విన్నవించారు.ఈ సమస్యపై సానుకూలంగా స్పంది ంచి త్వరలోనే వారి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. సముద్ర తీరంలో బోట్లు నిలుపుకోవాలంటే పాట్లు పడాల్సి వస్తుందని మత్స్యకారుల ఆవేదన చెందుతున్నారని తమ దృష్టికి వచ్చిన వెంటనే జనవాణి అర్జీ అందజేయ డానికి జనసేన మంగళగిరి ప్రధాన పార్టీ కార్యాలయానికి బాధితులను తీసుకువచ్చన్నారు. వైసీపీ నాయకులు తమ స్థలం కబ్జా చేయడమే కాకుండా అడిగితే చంపేస్తామని బెదిరిస్తున్నారని ఓ మహిళ ఆక్రోశం వ్యక్తం చేశారన్నారు. మత్స్య కారుల జీవనాధారమైన బోట్లను సముద్ర తీరం నుంచి తొలగించకుండా చూడాలని బాపట్ల జిల్లా అడివి పంచాయతీ, రామచంద్రపురం గ్రామ మత్స్య కారులు తమ సమస్యను పరిష్కరించాలన్నారు. దీంతోపాటు గ్రామానికి సమీపం లోని 3.5 సెంట్ల స్మశాన భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకొని ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మత్స్యశాఖ కమిషనర్‌తో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరిం చాలని సూచించారు. కార్యక్రమంలో పిట్టలవాని పాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్,లీగల్ సెల్ సభ్యురాలు కత్తి నాగలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : పేకాట స్థావరంపై చందోలు పోలీసులు మంగళవారం దాడి చేశారు.చందోలు ఎస్సై ఆర్.స్వామి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలో అల్లూరు గ్రామంలోని వాలు కాలువ మామిడి చెట్లు వద్ద పేకాట ఆడుతున్నారనే సమాచారం రావడంతో తమ పోలీస్ సిబ్బందితో దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.4,500 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.మండల పరిధిలోని గ్రామాల్లో ఎవరైనా చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు.

మద్యం షాపుల్లో చోరీ

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని రెండు మద్యం దుకాణాలలో చోరీ జరిగిన సంఘటన మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది.అద్దంకి నార్కెట్పల్లి రహదారి ప్రక్కన శాంతి నగర్ వద్దనున్న మారుతి వైన్స్ వెనుక నుంచి గుర్తుతెలియని దొంగలు రేకులను తొలగించి లోనికి ప్రవేశించి అందులో ఉన్న రూ.4 లక్షలు విలువైన మద్యాన్ని అపహరించుకుపోయారు. దుకాణంలో ఉన్న సీసీ కెమెరా హార్డ్‌డిస్క్‌ను తీసుకెళ్లారు. బల్లికురవ మండలం వైదన కొప్పెరపాడు రోడ్డు ప్రక్కన ఉన్న అంకమ్మ తల్లి వైన్స్ వాచ్‌మెన్‌ని గాయపరిచి షాపు షట్టర్లు పగలగొట్టి అందులో 13 ఫుల్‌బాటిల్స్ అపహరించుకుపోయారు. మొత్తం ఎనిమిది మందివరకు చోరీలో పాల్గొన్నట్టు వాచ్‌మెన్ తెలిపారు. మద్యం దుకాణాలను అద్దంకి సీఐ సుబ్బరాజు పరిశీలించి, క్లూస్ టీంనిపుణులు వేలిముద్రలను సేకరించారు. యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బగలాముఖి ఆలయంలో ఎమ్మెల్యే దంపతుల పూజలు

విశాలాంధ్ర-పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయంను మంగళవారం బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ దంపతీ సమేతంగా సందర్శించారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తరప్రదేశ్ ప్రయాగ రాజ్‌లో జరుగుతున్న కుంభమేళా సందర్భంగా అక్కడ నుండి తెప్పించిన పవిత్ర నది జలములతో 108 కలశము లతోశ్రీ అమ్మవారికి ప్రత్యేక కుంభాభిషేకము నిర్వహిం చారు. అమలాపురం కాకినాడ నుండి విచ్చేసిన వేద పండితులు శాస్త్రవంతంగా జరిపించారు. వచ్చిన భక్తులందరికీ అమ్మవారి తీర్థప్రసాద వినియోగం, అభిషేక జలాలు పంపిణీ చేశారు. అయన వెంట ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహ మూర్తి ఉన్నారు.

కబ్జా భూముల్లో హెచ్చరిక బోర్డులు

విశాలాంధ్ర - వేటపాలెం : కబ్జాకు గురైన భూములపై డివిజనల్ స్థాయి అధికారులు దృష్టి సారించారు.ప్రభుత్వ అసైన్డ్,డ్రైనేజీ భూములను ఆక్రమించి దర్జాగా పబ్బం గడుపుకుంటున్న అక్రమార్కులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నాలుగు రోజుల క్రితం మండల పరిధిలోని స్థానిక రైల్వే స్టేషన్ వెనుక వైపు సంతరావూరు వెళ్లే రహదారి ఎడమ చేతి వైపు ప్రక్కన వేటపాలెం రెవిన్యూ గ్రామంలో 253 సర్వే నంబర్‌లో ఐదున్నర ఎకరాల చీరాల సబ్ డివిజనల్ డ్రైనేజీ శాఖకు చెందిన భూమిలో డ్రైనేజీ రెవిన్యూ శాఖల అధికారులు ఉమ్మడిగా హెచ్చరిక బోర్డును పెట్టారు.ఈ సర్వే నంబర్‌లో డ్రైనేజీ శాఖకు చెందిన దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో ఉంది.తూర్పు వైపు నీటి కాలువ ఉత్తరం సంతరావూరు రోడ్డు పడమర వైపు రొంపేరు మురుగు కాలువ దక్షిణం కొత్త కాలువ హద్దులుగా ఉన్నాయి.ప్రభుత్వానికి చెందిన విలువైన ఆస్తులు ప్రజా అవసరాలకు కాకుండా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో అన్యాక్రాంతమవుతున్నాయి.ఒకరిని చూసి మరొకరు అక్రమాలకు పాల్పడుతున్నారు.ఈ ఆక్రమణల వలన కాలువ కట్టలు కుచించుకుపోయి అధిక వర్షం పడిన సమయంలో నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడుతుంది.చుట్టుప్రక్కల పొలాలు ముంపుకు గురవుతున్నాయి.రొయ్యల చెరువుల వలన ఏర్పడే వ్యర్థ పదార్థాలు వలన నీటి జలాలు కలుషితం అవుతున్నాయి.ఫలితంగా ఆ నీటిని తాగుతున్న ప్రజలు తీవ్ర అనారోగ్య బారిన పడుతున్నారు.భూగర్భ జలాలు కలుషితం కావడంతో చాలాచోట్ల రక్షిత మంచినీటి పథకం ద్వారా త్రాగునీరు సరఫరా చేస్తున్నారు.20 ఏళ్ల క్రితమే అక్రమార్కులు రెవిన్యూ డ్రైనేజీ శాఖల అధికారుల కళ్ళు కప్పి యదేచ్ఛగా అక్రమంగా రొయ్యల చెరువులు తవ్వారు.అప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ధనార్జన ఆర్జించారు. ఈ అక్రమ రొయ్యల చెరువుల గురించి ఏడేళ్ల క్రితమే విజిలెన్స్ అధికారులు సర్వే నిర్వహించారు.ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనట్లు గుర్తించి సంబంధిత అధికారులకు రిపోర్ట్ చేశారు.అక్రమార్కులు రాజకీయ బలంతో పెట్రేగిపోయారు.దీంతో అధికారులు సాచివేత ధోరణి అవలంబించారు. ఎట్టకేలకు డ్రైనేజీ రెవెన్యూ అధికారులు ఉమ్మడిగా ఆ చెరువులపై చట్టపరమైన చర్యలకు పూనుకోవటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అగ్నిప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ సాయం

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో రెడ్ క్రాస్ సొసైటీ ఎల్లప్పుడు ముందు ఉంటుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం చైర్మన్ కె.గౌరీ శంకర్ అన్నారు. నిజాంపట్నం హార్బర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరీల్లు పూర్తిగా దగ్ధమైన సంఘటనలో నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం వారి ఆధ్వర్యంలో నిత్య వసర వస్తువులు, కూరగాయలు, దుస్తులు, రగ్గులు, స్టీల్ వంట సామాన్లను అందజేశారు.ఈ సందర్భంగా గౌరీ శంకర్ మాట్లాడుతూ తీర ప్రాంతంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తామెప్పుడు సేవా, సహాయ కార్యక్రమాలు నిర్వహించడానికి ఎప్పుడూ ముందుంటామని చెప్పారు. ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం జాయింట్ సెక్రె టరీ డి.బసవరాజు, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : పొగాకు ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్ల రోడ్డు భద్రత నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని వెలిగండ్ల ఎస్సై మధుసూదన్ హెచ్చరించారు. మంగళవారం ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులతో ఆయన మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు చరవాణిలో మాట్లాడిన, పెద్దశబ్దంతో పాటలు పెట్టిన ట్రాక్టర్ యజమానులను, డ్రైవర్లను ఉపేక్షించేది తెలిపారు. డ్రైవర్లు లైసెన్స్‌లు కలిగి ఉండడంతోపాటు, వాహన రికార్డులు ఉండాలని, ముఖ్యగా పొగాకును తీసుకెళ్లే ట్రాక్టర్లు సైడ్ ఉన్న డోర్లు తెరిచి వెళ్తుంటారని ఆలా వెళ్లడం వల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ప్రజా నాయకుడు





విశాలాంధ్ర-యర్రగొండపాలెం : అధికారమే అండగా గత వైకాపా పాలనలో అక్రమార్కులు రెచ్చిపోయారు. భూబకాసురుల అవతారమెత్తారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూములనూ వదలలేదు. వివాదాస్పద, ఖాళీగా ఉన్న వాటిలోనూ పాగా వేశారు. చెరువులనూ చెరబట్టారు. రూ.కోట్ల విలువైన స్థలాలను దర్జాగా ఆక్రమించారు. కొన్నింటిలో స్థిరాస్తి వ్యాపారం చేశారు. ప్లాట్లుగా ఏర్పాటు చేసి తెగనమ్ముకుని జేబులు నింపుకొన్నారు. ఇంచార్జి తహశీల్దార్‌గా పని చేసిన వీరయ్య మంత్రి అండతో కోట్లు విలువ చేసే భూములను అమ్ముకున్నాడు. అకూటమి ప్రభుత్వం కొలువుదీరాక గత అయిదేళ్లలో చోటుచేసుకున్న అరాచకాలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. యర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండ రోడ్డులో తాఫిక్ బ్యాట్మెంటన్ కు గత ప్రభుత్వం వారు ఇచ్చిన కొంత స్థలాన్ని వైసీపీ ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్ అనే వ్యక్తి ఆక్రమించుకుని ఆన్లైన్ చేసుకున్నాడు. అతను ఆక్రమించిన భూమిలో సుమారుగా ప్రభుత్వ భూమి ఎకరం ఉంది. ఈ స్థలానికి వెనుక భాగంలోని కస్తూరిబా స్కూల్ కూడా ఉంది. ఈ ప్రభుత్వ స్థలాన్ని ఆ టాపిక్ బ్యాడ్మింటన్ కూడా ఎటువంటి సంస్థ పేరు మీద రిజిస్టర్ చేయకుండా ఇచ్చారు. దానిని కాపాడుకోవటంలో వారు విఫలం అయ్యారు. ఈ స్థలం సర్వే నెంబర్ 94-2ఈలో 34 సెంట్ల స్థలం షేక్ గౌసియా వైఫ్ ఆఫ్ మస్తాన్ వలి అను వారిపై ఆన్లైన్ చేసి ఉన్నారు. దానిలో 17సెంట్లను దొంతా కిరణ్ గౌడ్ ఆక్రమించుకు న్నాడు. ఆ సర్వే నెంబర్ పూర్తి విస్తీర్ణం 22.49 సెంట్లు కలదు. ఈ స్థలము ఆర్ ఎస్ ఆర్ నందు రాళ్లగుట్టగా చెప్పబడింది. ఇది ప్రభుత్వ భూమి దీనిని దొంత కిరణ్ గౌడ్ అనే వ్యక్తికి ఆన్లైన్ చేశారు. 94-1 సర్వే నెంబర్ లో 34 సెంట్లు, 94-2ఈ సర్వే నెంబర్ లో 17 సెంట్లు, 94-7 సర్వే నెంబర్ లో 26 సెంట్లు, సుమారు 77 సెంట్లు యర్రగొండపాలెం నుంచి విజయవాడ వెళ్లే రహదారి లో ఉన్న భూమి. ఇలా కోట్ల విలువ చేసే భూములను కబ్జా చేస్తున్న దీనికి కాపలాగా ఉండాల్సిన ప్రభుత్వ అధికారులు లంచాలు మత్తులో మునిగి అమ్ముతున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ సెక్రటరీ దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి ఎన్నోసార్లు కంప్లైంట్లు ఇచ్చినప్పటికీ పట్టించు కోకుండా దాట వేస్తున్నారు. ఆ స్థలాన్ని ఖాళీ చేయించి అక్కడే ఉన్నా కస్తూరిబా స్కూల్‌కి గ్రౌండ్ గాని, ఏదైనా ప్రభుత్వ కార్యక్రమాలకు కానీ వాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు కంప్లైంట్ చేసిన దీనిపై ఎటువంటి చర్యలు లేవు సంబంధిత అధికారులు స్పందించి దీనిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ కార్యాలయాలకు ఉపయోగ పడేలా చేస్తారని కోరుతున్నాను.

ఉప్పలదిన్నెలో పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని ఉప్పలదిన్నె గ్రామంలో మంగళ వారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి పశువైద్య అధికారి పి కోటేశ్వర రావు పాల్గొని గొర్రెలకు, మేకలకు, దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. అనంతరం గేదెలకు, ఆవులకు చూడి పరీక్షలు, గర్భ కోశ వ్యాధులకు చికిత్స నిర్వహించారు. గొర్రెలకు బొబ్బ రాకుండా ముందుగా టీకాలు వేయించుకోవాలని గొర్రె యజమానులకు వివరించారు. పశువైద్య సహాయకులు ఎస్.కె మోబిన, సురేష్, ప్రసాదు, నవనీత్, ఖాదరవల్లి, రైతులు పాల్గొన్నారు.

బీజేపీ మండల నూతన అధ్యక్షుడిగా సురేష్ బాబు ఎన్నిక

విశాలాంధ్ర - సింగరాయకొండ : భారతీయ జనతా పార్టీ మండల నూతన అధ్యక్షుడిగా కల్లగుంట సురేష్ బాబు ఎన్నికైన సందర్భంగా సింగరాయకొండ మండలంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి జిల్లా నూతన అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి మండల అధ్యక్షుడు కల్లగుంట సురేష్ బాబు పదవి సమయం ముగియగా మరలా రెండోసారి సింగరాయకొండ మండల అధ్యక్షులుగా ఎంపికై నందుకు సంతోషంగా ఉందని ఆయన్ని అభినందించారు. ఈ సమావేశానికి బిజెపి కార్యకర్తలు నాయకులు పాదాధికారులు, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జడ నారయ్యకు వైసీపీ నాయకుల నివాళులు

విశాలాంధ్ర - కనిగిరి: మండలంలోని ఏరువారిపల్లి గ్రామ పంచాయతీ గంగపాలెం ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ ఎస్సీ నాయకుడు జడ నారయ్య (బుద్ధ రామయ్య) గుండెపోటుతో హఠాత్ మరణం చెందడంతో విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మంగళవారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. నారయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. జెడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి,ఆవులు భాస్కర్ రెడ్డి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పల్నాటి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, సర్పంచ్ దమ్ము వెంకటయ్య, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, మాలకొండారెడ్డి పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు

విశాలాంధ్ర-చీమకుర్తి : ప్రభుత్వ నూతన మద్యం పాలసీలో కలుగీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ గజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. అందులో ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ చీమకుర్తి పరిధిలో మొత్తం రెండు మద్యం షాపులు నోటిఫికేషన్ జరిగింది. ఒకటి సంతనూతలపాడు. రెండు మద్దిపాడు మండలంలో గమల కులస్తులకు కేటాయించడం అయింది. కావున ప్రకాశం జిల్లాలోని సదరు కులస్తులు క్యాస్ట్ సర్టిఫికెట్, సప్లమెంటరీ క్యాస్ట్, సర్టిఫికెట్ నేటివిటీ, 27-1-25 నుండి 5-2-25 వరకు ఆఫ్లైన్లో చేసుకోనేవారు వివరాలు కొరకు ప్రొఫెషన్ ఎక్సైజ్ స్టేషన్ చీమకుర్తి నందు సంప్రదించ గలరని, దరఖాస్తు చేసుకునే వాళ్ళు చీమకుర్తి స్టేషన్ నందు అప్లై చేసుకో వచ్చునని సదరు వివరాలు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఉచిత పశు ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని చింతపూడి రైతు సేవా కేంద్రం పరిధిలోని కంభంపాడు గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో డీజీ పేట పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్.కె. మునీర్ మాట్లాడుతూ గ్రామంలోని సన్న జీవాల రైతులు సకాలంలో టీకాలు వేయించుకొని వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవాలని,ప్రతి వ్యాధికి వేసుకోవాల్సిన టీకాలు హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయని వినియోగించుకోవాలని కోరడమైనది. కంభంపాడు సర్పంచ్ మర్రి రామయ్య మాట్లాడుతూ పశువైద్యాధికారి సూచనల మేరకు అందరూ రైతులు అవకాశాన్ని వినియోగించుకొని నష్ట నివారణ చేసుకోవాల్సిందిగా కోరడమైనది. 480 గేదెదోడలు గొర్రెలు మేకలలో నట్టల నివారణ మందు తాపించడం జరిగింది. 6 పశువులకి కృత్రిమ గర్భధారణ 12 పశువులకి చూడి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ మర్రి రామయ్య,డీజీ పేట. పశు వైద్యాధికారి డాక్టర్ మునీర్, పశువైద్య సహాయకులు పందిళ్ళ ఎల్లయ్య, పాడే మరి సన్న జీవాల పెంపకం దారులు పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I, SADHU JOSHNA (Old Name) W/o. Yamarthi Vijay Kumar, Resident of Door No.5-22, Main Road, Vankayalapadu, Pusapadu Village and Post, Bapatla District- 523190, Andhra Pradesh. I have changed my surname as YAMARTHI JOSHNA (New Name) W/o. Yamarthi Vijay Kumar. Hereafter my surname is known as YAMARTHI JOSHNA (New Name) W/o. Yamarthi Vijay kumar.

మంత్రిని కలిసిన దోర్నాల మండల బిజెపి నాయకులు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : అమరావతిలోని సెక్రటేరియట్‌లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని, పెద్ద దోర్నాల బిజెపి మండల కన్వీనర్ సూరవరం గండి వీరారెడ్డి, మరియు ఎర్రగొండ పాలెం నియోజకవర్గ బిజెపి నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాల శాలవాతో సన్మానించడం జరిగింది. నియోజకవర్గ పలు అభివృద్ధి పనులకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం ఇంచార్జి యనుముల నాగేశ్వరావు, పెద్దారవీడు మండల పార్టీ అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి, దోర్నాల మండల పార్టీ అధ్యక్షులు సూరవరం గాంధీవీరారెడ్డి శాలువాతో సత్కరించడం జరిగింది.

పచ్చిరొట్ట పైర్లను వేసుకోవాలి

విశాలాంధ్ర - బేస్తవారిపేట : జనుము, జీలుగ, పిల్లి పెసర వంటి పచ్చిరొట్ట పైర్లు వేసుకోవాలని గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ రైతులకు సూచించారు. మండలంలోని బేస్తవారిపేట, సోమవారిపేట గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట పైర్లు వేసుకోవటం వలన భూమికి 2% నత్రజని, సూపర్ ఫాస్పేట్ ను అందిస్తుందని, జింకు, మాంగనీస్, ఇనుము, కాల్షియం వంటి సూక్ష్మధాతులను పంటకు చేకూరుస్తాయని, నేలలో కరగని మూలకాలను పంటకు అనుకూలంగా మార్చుతాయనీ, నీటి నిల్వసామర్థ్యం పెరుగుతుందని, నేల సహజ మిత్రులను వానపాముల ఉత్పత్తికి దోహదం చేస్తాయన్నారు.

రైతులు ఎఫ్ఎన్ఎస్ పథకాన్ని వినియోగించుకోండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : కంది పంట సాగు చేసే రైతులు 20 హెక్టార్లకు గాను ఒక సెక్టర్‌కి 500 రూపాయలు సబ్సిడీ వస్తుందని ఈ విధంగా నాలుగు సార్లు వినియోగించుకో వచ్చని వ్యవసాయ అధికారి ఈవి రమణ రైతులను కోరారు. మంగళవారం మండలంలోని మొగులూరు ఆహారం పుష్టహార భద్రతపై వ్యవసాయ అధికారిరంగా కృష్ణ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ క్రమంలో మొగులూరు మరవుగుంట్ల గ్రామాల్లో పొలం పిలుస్తుంది నిర్వహించారు. వరి కంది శనగ పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు, శనగలు పచ్చ పురుగు నివారణకు ప్రోగ్రాం 100 గ్రాములు ఒక ఎకరాకు పిచికారి చేయాలని ఫార్మర్ రిజిస్టర్ పోస్టర్ నందు రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని అందుకు కావలసిన పత్రాలను వీఏఏ అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన

విశాలాంధ్ర-కొండపి : మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు పట్ల ప్రజల్లో అవగాహన కలిగిస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సోమశేఖర్ మరియు ఎస్ఐ ప్రేమ్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సోమశేఖర్ మాట్లాడుతూ దొంగత నాలు, రోడ్డు యాక్సిడెంట్లు,సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ఏర్పాటు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం కొండెపి మండలంలో అన్ని గ్రామాల్లో ఆటోకు మైక్ అనౌన్స్మెంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు సహాయ తో ప్రజలలో చైతన్యం కల్పించడం కోసం ఒక వినూత్న కార్యక్రమానికి చేపట్టారన్నారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం దొంగతనాలు జరగకుండా నివారించడం, ప్రజలు దొంగతనాలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకో వాలి, సైబర్ నేరాలు పట్ల జాగ్రత్త వహించడం గురించి, హెల్మెట్ ధరిం చడం మొదలైన విషయాల గురించి ఆడియో రూపంలో ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు

విశాలాంధ్ర-కురిచేడు : దరిశి నియోజకవర్గ దివ్యాంగులకు గొప్ప సువర్ణా అవకాశం అని కురిచేడు మండల అధ్యక్షుడు మామిదాల వెంకయ్య అన్నారు. దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు వారి యొక్క లోపమును బట్టి ఇవ్వడం జరుగుతుందని అయితే ప్రతి ఒక్కరూ గమనించవలసిన విషయం మెడికల్ క్యాంపుకు వచ్చేముందు ఆధార్ కార్డు జిరాక్స్ రేషన్ కార్డు జిరాక్స్ సదరం సర్టిఫికెట్ పెద్దది చిన్నది యుఐడి కార్డు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకుని ఈనెల 31వ తేదీ ఉదయం 9 గంటలకు దరిశి ఆర్ అండ్ బి బంగ్లాలో క్యాంపుకు రావాలని దివ్యాంగులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి
- అభివృద్ధి పథంలో చీరాల : ఎమ్మెల్యే మద్దులూరి
- సీసీ రోడ్లు ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా ఇన్‌ఛార్జ్ ముంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.చీరాల మండలం దేవాంగపురి గ్రామంలో 47.5 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు అపూర్వ ఆదరణ లభించింది.తెలుగు దేశంపార్టీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన పల్లె పండుగ బహిరంగ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ గత పాలనలో జరిగిన విధ్వంసాన్ని సరిచేసి రాష్ట్ర అభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారన్నారు.ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం, యువత బంగారు భవిషత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు.గత వైకాపా ప్రభుత్వం సవాళ్లు చేయడమే తప్ప అభివృద్ధికి ఇచ్చిన నిధులు మళ్లించి రాష్ట్రం వెనుక పడేలా చేశార న్నారు. పింఛను వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదు సంవత్సరాలు తీసు కుంటే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచడంతో పాటు పాత బకాయిలు కలిపి చెల్లించిందన్నారు.అభివృద్ధికి కృషి చేస్తూనే సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా కృషి చేస్తున్నదన్నారు.ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్‌ను ఇచ్చామని, అన్నా క్యాంటీన్లు ద్వారా భోజన సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు, తల్లి దీవెన పథకాల ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి మద్దులూరి మాల కొండయ్య ప్రత్యేక శ్రద్ధతో పని చేస్తున్నారన్నారు.చీరాల ప్రముఖులు ప్రగడ కోటయ్య, గడ్డం కోటయ్యలను గుర్తు చేసుకున్నారు.

■ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ చీరాలలో రెండున్నర లక్షల జనాభా ఉన్నారని అందులో ఎక్కువ శాతం బడుగు, బలహీన వర్గాలు,రైతులు,చేనేతలేనని తెలిపారు.రైతులు లిఫ్ట్ ఇరిగేషన్ ఆధారంగా వ్యవసాయం చేస్తున్నారని,కాలువల ఆధునికీకరణ పనులు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో అర్హులైన వారికి సిఎం ఆర్ఎఫ్ నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.చీరాలలో హ్యాండ్ లూం పార్క్ ఏర్పరచి చేనేతల అభివృద్ధికి సహకరించాలన్నారు.చేనేతల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేద్దామన్నారు. చీరాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, కుంకలమర్రు గ్రామం వరకు, పొట్టి సుబ్బయ్యపాలెం వరకు రోడ్ల నిర్మాణం జరుగుతు న్నదని తెలిపారు. చీరాల నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

■ కలెక్టర్ జె.వెంకట మురళి మాట్లాడుతూ గతంలో తాను ప్రకాశం జిల్లాలో పనిచేశానని,ఈ ప్రాంత అభివృద్ధికి పరిపాలన పరంగా అందరితో కలిసి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.గతంలో ఇక్కడ నివసించే కొంతమంది ప్రజలకు కనీసం ఆధార్ కార్డు కూడా లేదని, తాను అటువంటి వారందరినీ గుర్తించి కార్డులు మంజూరు చేయించినట్లు తెలిపారు.చేనేతల అభివృద్ధికోసం లోన్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రైతుల నీటిపారుదల అవసరాల కోసం వెంటనే ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఎమ్మెల్యే కొండయ్య,బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ కృషి చేస్తున్నారన్నారు.

■ బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ చీరాల, బాపట్లలను జంట నగరాలుగా అభివృద్ధి చేద్దామన్నారు. టూరిజం అభివృద్ధికి సముద్ర తీర ప్రాంతంలో అవసరమైన చర్యలు తీసు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సజ్జ హేమలత, సిద్ధి వెంకట బుచ్చేశ్వర రావు,బొగ్గుల పార్థసారధి,గంజి పురుషోత్తం,పృథ్వి లలిత మోహన్, నాసిక వీరభద్రయ్య, చీరాల ఆర్‌డిఓ చంద్రశేఖర్ నాయుడు, తహశీల్దార్ కె.గోపీకృష్ణ, ఎంపీడీఓ పి.శివ సుబ్రహ్మణ్యం, విజయలక్ష్మి, టీడీపీ, బీజేపీ, జన సేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక చొరవతో బాపట్ల జిల్లా అభివృద్ధి

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా జిల్లాను అభివృద్ధి చేయడానికి అధికారులంతా ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థ సారథి చెప్పారు. జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. సమావేశానికి వచ్చిన మంత్రులకు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఘనంగా ఆహ్వానం పలికారు. సమావేశానంతరం ముగ్గురు మంత్రులు డీఆర్సీ సమావేశంపై సంక్షిప్తంగామీడియాతో మాట్లాడారు.

బాపట్ల అభివృద్ధిపై పలువురు మంత్రులు, ఎంపీ, కలెక్టర్, తమ అభిప్రాయాలను వెల్లడించారు.

విద్యుత్తు సమస్యలు రాకుండా చర్యలు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ : విద్యుత్ సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నా మని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. సూర్య ఘర్ పథకం కింద 334 యూనిట్లు ఏర్పాటు చేశామని, మరింత విస్తరింపచేయడానికి బ్యాంకులు సహకరించాలన్నారు. అద్దంకి నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసు కుంటామన్నారు. దెబ్బతిన్న పాత స్తంభాలను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. పొలాలలో ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలు అరికట్టడానికి, రాగి కొనుగోలు చేసే వ్యక్తులను పట్టుకోవాల న్నారు. సాగు కాల్వల పెండింగ్ బిల్లులపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కొరిశపాడు ఎత్తిపోతల పథకం భూసేకరణ పూర్తి చేయాలని, సమీక్షలో చర్చించిన అంశాలపై అధికారులు పనిచేస్తేనే ఫలితం ఉంటుందన్నారు. ఆలస్యంగా వచ్చే ఖరీఫ్ సీజన్ పంటల దిగుబడి, ముందుగా వచ్చే రబీ దిగబడి అంశాలను డిఆర్సీలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో మత్స్య సంపద వృద్ధికి నాలుగు లక్షల చేప పిల్లలు వేయాలన్నారు. ప్రకాశం, బాపట్ల జిల్లాలు ఒకేసారి చేపలు పిల్లలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్న క్యాంటీన్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.

సాగునీటికాలువల పనులు అత్యవసరంగా చేపట్టాలి : రెవిన్యూ మంత్రి అనగాని

సాగునీటి కాల్వల మరమ్మతు పనులు అత్య వసరంగా చేపట్టాలని రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశిం చారు. వెల్లటూరు కాల్వ పనులలో జాప్యం చేయరా దన్నారు. రేపల్లె నియోజకవర్గంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు చేయాల న్నారు. ఇటీవల జరిగిన తనిఖీలలో దస్త్రాలు చూపకుండా పలుమార్లు ఇబ్బందులుపెడుతున్న వ్యక్తులను సస్పె ండ్ చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖలో డ్రోన్ల వినియోగంపై శిక్షణ, అవగాహన కల్పించాల న్నారు. ఆక్వాహబ్ ఏర్పాటుకు అధికారులు శరవేగ ంగా పనులు చేపట్టాలన్నారు. రేపల్లె రహదారుల పై గుంతలు పూడ్చే నాణ్యత లోపించిందన్నారు. బాధ్యతగా పనిచేయండి, విధులపై శ్రద్ధ చూపాలని హెచ్చరించారు.

బాపట్ల వైద్య కళాశాల నిర్మాణానికి సీఎం హామీ : ఎంపీ తన్నేటి బాపట్లకు వైద్య కళాశాల నిర్మాణానికి మూడో విడతలో నిధులు విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు రుణ సదుపాయం కల్పించాలని అధికారులకు సూచించారు. సూర్యఘర్ పథకానికి బ్యాంకుల సహకరించాలన్నారు.

ప్రతి ఇంటికి సురక్షిత మైన తాగునీరు : కలెక్టర్ వెంకటమురళి : ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటి నీరు సరఫరా చేయడానికి రూ.3,500 కోట్లతో డిపిఆర్ పంపామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అమృతధార పథకం కింద 2.16 లక్షల గృహాలకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామ న్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి వేమూరు, రేపల్లె, బాపట్ల, చీరాల, పర్చూరు నియోజకవర్గాలలోని 18 మండలాలకు నీరు అందించేలా రూ.1,820 కోట్లతో నివేదించామన్నారు.నాగార్జునసాగర్ నుంచి ఐదు మండలాలకు నీరు ఇచ్చేలా రూ.450 కోట్లు, గుండ్లకమ్మ రిజర్వాయర్ నుంచి రెండు మండలాలకు నీరు ఇవ్వడానికి రూ.200 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. త్వరలో నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. బాపట్ల ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా ప్రతిపాదనలు పంపగా మంజూరు ప్రక్రియలో ఉందన్నారు. ఎన్ఆర్‌సి కేంద్రం మంజూరు అయిందని, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కానుందన్నారు. డిఆర్‌సిలో సమీక్షించిన అంశాలన్నీ పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సాగునీటికాలువల ఆక్రమణలు అరికట్టాలి : బాపట్ల ఎమ్మెల్యే వేగేశన: సాగు కాలువల ఆక్రమణ అరికట్టాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మంత్రిని కోరారు. డిబిసి రోడ్డుపై పాత బ్రిడ్జిని తొలగించి ఛానల్ వెడల్పు చేయాలన్నారు. కాల్వలపై లస్కర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎత్తిపోతల పథకాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. రహదారుల మరమ్మత్తులు త్వరగా పూర్తిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. గుంతలు పూడ్చే కార్యక్రమంలో నాణ్యత లోపించడంతో ప్రజల అవస్థలు పడుతున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. సూర్యలంక బీచ్ నిర్వహణ పంచాయతీకి అప్పగించాలి లేదా పర్యాటక శాఖ బాధ్యత తీసుకోవాలని మంత్రిని కోరారు. అడవి గ్రామంలో అటవీ శాఖ భూమి సేకరించి బోట్ షికార్ అవకాశం కల్పించాలన్నారు. బీచ్ లో సౌకర్యాలు ఏర్పాటు చేసి, అభివృద్ధికి మరింత చొరవ చూపాలన్నారు.

ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేయాలి : వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు లంక గ్రామాలలో తాడిగిరి పాలెం, పోతుర్లంక ఎత్తిపోతల పథకలు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మంత్రిని కోరారు. వివిధ పనులకు సంబంధించిన బిల్లులు నిలిచాయని, నిధుల విడుదలకు మండల స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని మంత్రి దృష్టికి తెచ్చారు.

పర్చూరులో అధ్వానంగా ఎత్తిపోతల పథకాలు : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి పర్చూరు నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలు నిర్వహణ అధ్వానంగా ఉందని పర్చూరు శాసన సభ్యులు ఏలూరు సాంబశివరావు చెప్పారు. 40 వేల ఎకరాలు ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి రైతులు సాగు చేసుకుంటున్నారని, ప్రస్తుతం నష్టాలు చవిచూస్తున్నారని వివరించారు. రైతులను ఆదుకోవాలని అన్నారు. కొత్త లేఅవుట్లలో తాగునీటి సౌకర్యం కల్పించాలని మంత్రిని కోరారు. సి ఆర్ ఎఫ్ నిధులతో రోడ్లు నిర్మించలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. రహదారులు సరిగా లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. పనులు సరిగా జరగడం లేదని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

మరమ్మతులు వేగంగా చేపట్టాలి : చీరాల ఎమ్మెల్యే కొండయ్య : చీరాల నియోజకవర్గం ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి ఉందని, మరమ్మతు పనులు వేగంగా చేపట్టాలని చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య మంత్రి దృష్టికి తెచ్చారు. అభివృద్ధి పను లకు ప్రతిపాదన పంపి నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు.ఎత్తిపోతల పథకాలు శిధిలా వస్థకు చేరటం వలన సాగునీరు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి తెలిపారు. త్వరితగతిన పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కోవిలంపాడులోనే ఎంపీయుపీ పాఠశాల కొనసాగించాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను తొలగించి దాని స్థానంలో మోడల్ ప్రైమరీ పాఠశాలను ఏర్పాటు చేయబోతున్నట్లుగా పాఠశాల సిబ్బంది ద్వారా మాకు తెలిసింది. కోవిలంపాడు మిట్టపాలెం గ్రామాల నుండి మన పాఠశాలలో మొత్తం 113 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యాభ్యాసాని కొనసాగిస్తున్నారు.6,7,8 తరగతులలో 56 మంది చదువుకుంటున్నారు. ఈ కోవిలంపాడు పాఠశాల లోని 6,7,8 తరగతులను శీలంవారిపల్లి జడ్.పి. హెచ్ స్కూల్ లో విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నారు. ఇలా జరిగితే కోవిలంపాడు మరియు మిట్టపాలెం గ్రామాల లోని విద్యార్థిని విద్యార్థులు మొత్తం 56 మంది కొన్ని కిలోమీటర్లు నడిచి వెళ్లవలిసి ఉంటుంది .ముఖ్యంగా మిట్టపాలెం విద్యార్థిని విద్యార్థులు సుమారుగా 5 కిలోమీటర్లు నడిచి వెళ్లవలిసి ఉంటుంది. 6,7,8 తరగతులలో చదువుతున్న విద్యార్థుల వయస్సు చాల తక్కువ ,వాళ్ళు 5 కిలోమీటర్లు నడిచి వెళ్లే పరిస్థితి లేదు. దీనివలన వారు ప్రైవేట్ పాఠశాల వైపు మొగ్గు చూపే అవకాశం ఉన్నది. ఇలా జరిగితే భవిషత్తులో కోవిలంపాడులోని పాఠశాల మనుగడకే ప్రమాదం వస్తుంది.అంతే కాకుండా కోవిలంపాడు మరియు మిట్టపాలెం గ్రామాల లోనివిద్యార్థిని విద్యార్థులు, శీలంవారి పల్లి జడ్పీహెచ్ స్కూల్‌కు వెళ్లాలంటే నూతనంగా వేసిన రాష్ట్ర, జాతీయ రహదారిని 167బి దాటవలిసి ఉంటుంది. కోవిలంపాడు చెరువుకట్ట చుట్టూరా నడిచి వెళ్లవలిసి ఉంటుంది. ఇది విద్యార్థిని విద్యార్థులకు చాలా ప్రమాదకరా విషయం. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను అందులో విద్యా బోధన చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ టీచర్స్‌ను యధావిధిగా కొనసాగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిది షేక్ రజ్జబ్ బాషా, మాజీ సర్పంచ్ తదితరులు ఉన్నారు.